# శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కాలేజ్ పాలెం -నాగర్ కర్నూల్ జిల్లా

# బి.ఏ.(ఎల్) తెలుగు విభాగము

## ప్రోగ్రామ్ ఔట్ కమ్ (లాంగ్వేజ్- తెలుగు )

తెలుగు విభాగం నుండి డిగ్రీ విద్యార్థుల కోసం ప్రధాన భాషగా బి. ఏ(ఎల్ )తెలుగు సబ్జెక్టులను బోధిస్తున్నాం . బి. ఏ (ఎల్ ) తెలుగు విద్యార్థులకు ప్రధానాంశంగా తెలుగును బోధించడం వలన వాళ్ళకు భాషా ,సాహిత్యాల పరిచయం ఏర్పడుతుంది . బి. ఏ (ఎల్ ) విద్యార్థులకు లాంగ్వేజ్ తెలుగు బోధించడం వలన సాహిత్య ప్రక్రియలపై మరియు భాషా అంశాలపై స్థూల అవగాహన ఏర్పడుతుంది.తెలుగు భాషా చరిత్ర అధ్యయనం ద్వారా భాషా ,ప్రాచీనాధునిక సాహిత్య అంశాలతోపాటుఛందో వ్యాకరణ అలంకారాది శాస్త్రాలను ఈ కోర్సులో అంతర్భాముగా చేర్చి మొత్తం పన్నెండు పేపర్లుగా బోధిస్తున్నాము . అందుకోసం ఈ కోర్సును మా విభాగం నుండి ఆహ్వానిస్తున్నాము. ఈ కోర్సు వలన ఈ క్రింది ప్రయోజనాలు ఉన్నాయి .

సామాజిక ప్రయోజనం :

1. ఏ సమాజానికైనా భాష జీవం వంటిది. అట్లాంటి భాషను లిఖిత రూపంలో విద్యార్థులకు అందించడం వలన సామాజిక ప్రయోజనం నెరవేరుతుంది.
2. సాహిత్యము సామాజిక ప్రతిబింబం. సమాజంలోని ప్రాకృతిక ,మానవ వికాస దశాలను లిఖిత రూపంలో సాహిత్యం ఒకతరం నుండి మరో తరానికి అందిస్తుంది.
3. సాహిత్యాన్ని ప్రత్యేకంగా అధ్యయనం చేయడం వలన సామాజిక సేవా దృక్పథం అలవడుతుంది.

## విద్యార్థికి జరిగే ప్రయోజనం

1. తెలుగు మాతృభాష . కనుక విద్యార్థి భాషా నైపుణ్యాలను పొందటానికి తెలుగు బోధన ఉపయోగపడుతుంది.
2. ఏ ఇతర శాస్త్రాల ద్వారా పొందలేని మానసిక వికాసాన్ని విద్యార్థులు మాతృ భాష ద్వారా పొంద గలుగుతుంది.
3. సాహిత్య అధ్యయనం ద్వారా విద్యార్థులు మానవీయ విలువలను నేర్చుకుంటారు.
4. కుటుంబ ,సామాజిక సంబంధాలను విద్యార్థులకు సాహిత్యం ద్వారా నేర్పించవచ్చు .
5. విద్యార్థులకు సాహిత్యం గురించిన ప్రాథమిక అవగాహన ఏర్పడుతుంది .
6. ఇతరులపట్ల గౌరవ ,మర్యాదలతో వ్యవహరించే తీరు విద్యార్థులకు సాహిత్య బోధన ద్వారా అలవడుతుంది.
7. బి. ఏ(ఎల్ )తెలుగు చదివిన విద్యార్థులు దేశంలో ఎక్కడైనా ఎం.ఏ. తెలుగు,సంస్కృతం,ఇంగ్లీషు,చరిత్ర, కోర్సులను చదువుకోవచ్చు.

8. భాషానైపుణ్యాలను సంపాదించి మీడియాలో,ఇతర రచనా,భాషానువాద రంగాలలో ఉపాధిని పొందవచ్చు.
9. గతం తాలూకు చరిత్ర ,సంస్కృతిని సులభ పద్ధతిలో సృజనాత్మకత సాహిత్యం ద్వారా విద్యార్థులకు నేర్పించవచ్చు.
10. మాతృభాష బోధన అతి ముఖ్యమైన సబ్జెక్టుగా వుంటుంది . కనుక సాహిత్యం చదివిన విద్యార్థులకు అధ్యాపకులుగా ఉపాధి అవకాశం దొరుకుతుంది.
11. ఆధునిక సమాజంలో ప్రింట్ ,ఎలక్ట్రానిక్ మీడియా ,సోషల్ మీడియా ప్రాధాన్యత విపరీతంగా పెరిగింది. తెలుగు భాషను చదువుకున్న విద్యార్థులకు ఈ అన్ని రకాల మీడియాలలో ఉపాధి అవకాశం దొరుకుతుంది.
12. మాతృభాష మీద పట్టున్న విద్యార్థులు ఇతర ఏ భాషలనైనా సులభంగా నేర్చుకోగలుగుతారు. అది తెలుగు బోధన వలన విద్యార్థులకు జరిగే ప్రయోజనం.
13. రచయితలకు సమాజంలో మేధోపరమైన గౌరవం వుంటుంది. దాదాపుగా రచయితలందరూ సాహిత్య అధ్యయనం వలననే తయారవుతారు. కనుక తెలుగు సాహిత్యాన్ని బోధించడం వలన విద్యార్థులు రచయితలుగా మారే అవకాశం వుంది.
14. ఇవ్వాళ్టి సమాజంలో ప్రతీ వస్తువు ప్రచారం ద్వారానే అమ్ముడవుతుంది. మీడియాలో ఈ ప్రచారానికి కావలసిన కోటేషన్స్ను తెలుగును సూక్ష్మంగా అధ్యయనం చేసిన విద్యార్థులే రాయగలుగుతారు. ఈ సంస్థలలో తెలుగు చదివిన విద్యార్థులకు ఉపాధి లభిస్తుంది.

## లాంగ్వేజ్ పూల్ కోర్సు ఔట్ కమ్

1. పత్రికా రచనా నైపుణ్యాలు నేర్పిస్తాము. తద్వారా జర్నలిస్టులుగా ఉపాధిని పొందుతారు.
2. స్క్రిప్ట్ రచన నైపుణ్యాలు నేర్పిస్తాము. దీని ద్వారా కవులు రచయితలుగా ప్రయోజనాన్ని పొందుతారు.
3. సృజనాత్మక సాహిత్య ప్రక్రియలైన కవిత్వం,కథ,నవల, లేఖ, మొదలైన వాటిలో రచనా పద్ధతులను నేర్పిస్తాము. ఫలితంగా నైపుణ్యం గల రచయితలుగా స్థిరపడవచ్చు.

4 సాహిత్య అధ్యయనం ఒక అలవాటుగా వుండాలి. దీనిని బోధన ద్వారా విద్యార్థులకు నేర్పించడం జరుగుతుంది .

# బి.ఏ(ఎల్) తెలుగు కోర్సు ఔట్ కమ్

## పేపర్ –I, III,IX, XII . (ప్రాచీనాధునిక కవిత్వం )ఎం.ఎల్.

1 . పద్యాన్ని చదివి అర్థం చేసుకునే పద్ధతిని నేర్పించడం వుంటుంది.

2. వచన కవిత్వాన్ని చదివి దానిలో వున్న వస్తు ,శిల్ప నైపుణ్యాలను,వైవిధ్యాన్ని విద్యార్థికి అర్థం చేయించే

బోధనా పద్ధతి వుంటుంది.

3 . కవిత్వ అధ్యయనం వలన విద్యార్థికి భాషా నైపుణ్యం పెరుగుతుంది.

4 . దీని ద్వారా నివేదికా రచన , వ్యాస రచనలో ప్రావీణ్యం పొంది ఉపాధి అవకాశాలను పొందుతారు .

5 . సృజనాత్మక సాహిత్యంలోని ప్రత్యేకాంశాల బోధనా వుంటుంది. దీని ద్వారా విద్యార్థిలో సృజనాత్మకత

వికశిస్తుంది.

## పేపర్ -V, VII (ప్రాచీనాధునిక సాహిత్య చరిత్ర ) ఎం.ఎల్

1 . సాహిత్య చరిత్రను అధ్యయనం చేయడం వలన విద్యార్థికి తెలుగు సాహిత్య గత ,వర్తమానముపై అవగాహన పెరుగుతుంది.

2 . సాహిత్య చరిత్రలో కవులు -కావ్యాలు ,సాహిత్య ఉధ్యమాలు , సాహిత్య ప్రక్రియలు గురించబోధన వుంటుంది. ఈ అంశాలకు సంబండించిన ప్రశ్నలు వివిధ పోటీ పరీక్షలలో అడుగుతారు . వీటపై అవగాహన వుండడం వలన విద్యార్థులకు సులభంగా ఉద్యోగాలు లభిస్తాయి.

3 . సాహిత్య సంప్రదాయం గురించిన అవగాహన వున్న విద్యార్థులు అధ్యాపకులుగాఉపాధినిపొందుతారు.

ఈ కోర్సును బోధించడం వలన విద్యార్థులలో సాహిత్య పరిణతి పెరుగుతుంది.

4 . సాహిత్య చరిత్ర ద్వారా సామాజిక చరిత్ర తెలుసుకునే అవకాశం విద్యార్థులకుఈకోర్సుద్వారా లభిస్తుంది.

## పేపర్ – II ,IV , VI ,VIII ( బాలవ్యాకరణం +ఛందస్సు )ఎం. ఎల్.

1 . వ్యాకరణాన్ని విద్యార్థి అధ్యయనం చేయడం వలన భాషా నిర్మాణం తేలుస్తుంది. అక్షర దోషాలు లేకుండా రాసే శక్తి లభిస్తుంది. దీని వలన అధ్యాపకులుగా ఉపాధిని పొందవచ్చు.

2. భాషా సంస్కారం ప్రతీ సాహిత్య విద్యార్థికి అవసరం. ఇది కేవలం వ్యాకరణం ద్వారా అబ్బుతుంది.

3. వ్యాకరణం , అలంకారాలు , ఛందస్సులను కలిపి సాహిత్య శాస్త్రం అంటారు . ఈ శాస్త్రానికి సంబంధించిన సంపూర్ణ అవగాహన ఈ కోర్సు వలన విద్యార్థికి అందుతుంది.

## పేపర్ -X , (తెలుగు భాషా చరిత్ర ) ఎం.ఎల్.

1 . భాష సాహిత్యాన్ని వ్యక్తీకరించే ఒక ఉత్తమ సాధనం . ఈ భాషను విద్యార్థులకు ఈ కోర్సు ద్వారా నేర్పించబడుతుంది .

2 . మౌఖిక భాషకు , లిఖిత భాషకు మధ్య తేడా వుంటుంది. ఇది తెలిసిన వాళ్ళే భాషావేత్తలు అవుతారు. ఈ కోర్సు బోధన వలన విద్యార్థులను భాషా శాస్త్రవేత్తలుగా రూపొందించవచ్చు.

3 . లేఖనా నైపుణ్యం భాష ద్వారానే సాధ్యమౌతుంది. విద్యార్థులకు ఈ స్కిల్ ను బోధించడానికి ఈ కోర్సు దోహదపడుతుంది.

## పేపర్ – XI, ( అలంకారశాస్త్రం -విమర్శ )ఎం.ఎల్.

1 . ఈ కోర్సు బోధన వలన విద్యార్థిలో విమర్శనాత్మక దృక్పథం పెరుగుతుంది.

2. సాహిత్యాన్ని శాస్త్రీయంగా అధ్యయనం చేసే శక్తి విద్యార్థికి లభిస్తుంది.

3. ఏ విషయాన్నైనా పోల్చిచూడడం అనే దృష్టిని విద్యార్థిలో పెంపొందించడం జరుగుతుంది.

-o-